**రిపోర్టర్లు కావలెను**

జనం కోసం నిరంతరం అక్షర సమరం చేసేందుకు దూసుకు వస్తున్న **'జర్నలిస్ట్ ఫైల్'** దినపత్రికకు ఏపీలో జిల్లా ప్రతినిధులుగా పనిచేయుటకు విలేకరులు కావలెను. తెలుగులో స్పష్టంగా మాట్లాడటం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. కొత్త వారికి అవకాశం ఉంటుంది.

సంప్రదించాల్సిన సెల్ నెం : 9502535152, 7416812467



బుధవారం 10.07.2024

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 సంచిక -153 www.journalistfile.com పేజీలు 4 వెల : రూ.5.00


### రైతులకు అండగా ఉందాం ...

## వ్యవసాయాన్ని పండుగలా చేద్దాం

- అన్నదాతలకు ఊతమివ్వండి....కౌలు రైతులకు రుణాలు సులభతరం చేయండి
- సంపద సృష్టించే రంగాలకు బ్యాంకులు ప్రోత్సాహం ఇవ్వాలి
- 100 శాతం డిజిటల్ లావాదేవీలు సాధించాలి. నోట్ల వాడకం పూర్తిగా తగ్గిస్తే అవినీతి పోతుంది.
- 5 రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, బ్యాంకర్లు, నిపుణులతో సబ్ కమిటీ
- స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ లో సిఎం నారా చంద్రబాబు నాయుడు
- సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో 227వSLBC సమావేశం
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళిక విడుదల.
- రూ.3,75,000 కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ.1,65,000 కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళిక

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్రంలో వ్యవసాయానికి ఊతమిచ్చేలా బ్యాంకులు పనిచేయాలని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కౌలు రైతులకు రుణాలు సులభంగా అందే పరిస్థితి రావాలి అన్నారు. దీని కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సిఎం స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ లో అన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం జరిగింది. 227వ %వాదీజ% సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళికను విడుదల చేశారు. రూ.3,75,000 కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ.1,65,000 కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళిక విడుదల చేశారు. వ్యవసాయ రంగానికి రూ.2,64,000 కోట్లు రుణాలు లక్ష్యంగా పెట్టుకున్నారు. గతం కంటే 14 శాతం అధికంగా రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. డైరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, వ్యవసాయ యాంత్రీకరణకు, వ్యవసాయం రంగంలో మౌళిక సదుపాయాలకు రూ.32,600 కోట్లతో రుణ ప్రణాళిక రూపొందించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతా రంగానికి రూ.3,23,000 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా... ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,75,000 కోట్లు రుణ ప్రణాళికా లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గతంతో పోల్చితే 16 శాతం అధికంగా రుణాల లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ రంగానికి గత సంవత్సరం రూ.2,31,000 కోట్లు రుణ లక్ష్యంగా పెట్టుకోగా అందులో 90 శాతం అనగా రూ.2,08,136 కోట్ల రుణాలు మంజూరు జరిగిందని సమావేశంలో

2 లో



### ఆ దుర్మార్గుడు

## విద్యుత్ రంగాన్ని నాశనం చేశాడు

- జగన్ పాలనలో అదనంగా ఉత్పత్తి లేదు..ఉన్న ప్రాజెక్టులు పూర్తి కాలేదు
- తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్ల నష్టం
- ఐదేళ్లలో ప్రజలపై ఛార్జీల రూపంలో రూ.32,166 కోట్లు భారం మోపారు
- అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి
- విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- అతి తొందరలోనే విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతాం
- సామాన్యుల ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకుంటాం
- ఇక విద్యుత్ కోతలు ఉండవు ... నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తాం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అసమర్థతతో ప్రజలకు, విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ట్రూ అప్, ట్రూ అప్ ఫ్యూయల్ అంటూ కొత్త కొత్త పేర్లతో వడ్డించిన ఛార్జీలతో రూ.32,166 కోట్ల భారాన్ని మోపి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు చేసిన తప్పిదాలు తవ్వేకొద్దీ భయంకరంగా బయటపడుతున్నాయన్నారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. "గత 5 ఏళ్లు ఏం జరిగింది..రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మళ్లీ సమిష్టిగా ఏం చేయాలన్న దానిపై ఆలోచిస్తున్నాం. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ప్రజలు గెలిచారు...ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత మాపై ఉంది. సముద్రంలోకి దిగితే కానీ లోతు ఎంతుందో తెలుస్తుందన్నట్లుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్నాయి. మాపై నమ్మకంతో గెలిపించిన ప్రజల్లో విశ్వాసం నింపుతాం. వ్యవస్థను గాడిలో పెట్టి, ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా పరిపుష్టి చేయాలో చర్యలు ప్రారంభించాం. అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నాం. సమర్థవంతమైన పాలనతో మెరుగైన ఫలితాలు పేదలకు అందుతాయి. బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే కష్టాలు అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భవిష్యత్తుతో ఏ విధంగా ఆడుకున్నారో, పిల్లల భవిష్యత్తును ఎలా దెబ్బతీశారో చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. సామాన్యుల ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకుంటాం." అని సీఎం చంద్రబాబు వివరించారు.

**విద్యుత్ తోనే అందరి జీవితం ముడిపడి ఉంది :** "విద్యుత్ తోనే అందరి జీవితం ముడిపడి ఉంది. ఎంత సమర్థవంతంగా వినియోగించుకోగలిగితే అన్ని లాభాలు ఉంటాయి. 1995-2004లో 1.0 సంస్కరణలు తీసుకొచ్చాం. దేశంలో ఎవరూ తీసుకురావడానికి సాహసం చేయలేనప్పుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం. ఒడిశా తెచ్చి కూడా వెనక్కిపోయింది. 2014లో అధికారంలోకి వచ్చాక 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉంది. దీంతో 2.0 సంస్కరణలు తెచ్చాం. 2019-24లో మధ్య ఉన్న ప్రభుత్వం టారిఫ్ భారం పెంచింది. అప్పులు కూడా రూ.1,29,503 కోట్లు తెచ్చారు. గత ప్రభుత్వ చేతకానితనం, అహంకారంతో విర్రవీగిన వ్యక్తి వల్లే అంత నష్టం వాటిల్లింది. దీనిపై రాగద్వేషాలకు అతీతంగా ప్రజలు ఆలోచించాలి." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మిగులు విద్యుత్ సాధించాం :** "1998లో రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. దేశంలోనే మొదటి ఈఆర్సీని తీసుకొచ్చాం. వీటి ఫలితంగా జనరేషన్, ట్రాన్స్ మిషన్, పంపిణీ సంస్థలు వచ్చాయి. జాతీయ స్థాయిలో సగటున 7.1 శాతం మిగులు విద్యుత్ సాధించాం. 2003-04 మధ్య మిగులు విద్యుత్ సాధించాం. 2004లో నా పవర్ పోయినా..నేను తెచ్చిన సంస్కరణల వల్ల దేశం బాగుపడింది. 2004లో నన్ను

2 లో

## పాఠశాల కోసం పాక నిర్మించిన గిరిజనులు..

### స్పందించిన మంత్రి లోకేష్!



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తోంది. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ 'ప్రజా దర్బార్' కార్యక్రమం చేపట్టారు. ప్రజా దర్బార్ తో సామాన్యుల జీవితంలో వెలుగులు నింపుతున్నారు. ఈ కార్యాక్రమం ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ విద్య వ్యవస్థ పై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. తాజాగా సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలోని మారుమూల గ్రామంలో పాఠశాల కోసం పాక నిర్మించి విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని మంత్రి లోకేష్ తెలుసుకొని స్పందించారు. పార్వతీపురం మన్యం జిల్లా కిందుగూడ గ్రామస్తులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ

## 'భోగాపురం పనులు' పరిశీలన..

### జగన్ 'నిధులు' దుర్వినియోగంపై విచారణ

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు దృష్టి సారించారు. అందులోభాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మంగళవారం భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులను పర్యవేక్షించారు. ఆ క్రమంలో ఎయిర్‌పోర్ట్ టెర్మినల్, రన్ వే తదితర నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అలాగే జాతీయ రహదారితో ఎయిర్‌పోర్ట్ కనెక్టవిటీ రోడ్డును సైతం ఆయన పరిశీలించారు. అదేవిధంగా విమానాశ్రయం భూసేకరణకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్ వివరించారు.



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటనలో విజయనగరం ఎం.పి. కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యులు లోకం నాగ మాధవి, అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా ఉన్నతాధికారులతోపాటు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం పాల్గొన్నారు.

ఇక కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా భీమవరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి గతంలో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే.. వాటిని జగన్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియోగించిన నిధులకు ఖచ్చితమైన లెక్కలు అయితే లేవని మండిపడ్డారు. అయితే గత జగన్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగంపై విచారణ జరుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఇక

2 లో

## ప్రజలకు మేలు జరిగే ఏ పథకాన్ని ఆపే ప్రసక్తే లేదు

- మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి




**కడప( జర్నలిస్ట్ ఫైల్ ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాపక్షపాతితో పనిచేస్తుందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో మంచి ప్రభుత్వం అనిపించు కునేలా వ్యవహరిస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం లాగా దాడులు చేసే సంస్కృతీ తమకు లేదని చెప్పారు.

ఉమ్మడి కడప జిల్లాలో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈరోజు(మంగళవారం) కడపలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాల్లో యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్లను నియమించడం జరిగిందని చెప్పారు.

ఒకటో తేదీనే రూ. 65 లక్షల పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని ఉద్ఘాటించారు. వైసీపీ నిరుద్యోగుల పొట్ట కొట్టిందని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిగా డీఎస్సీ విడుదల చేసి నోటిఫికేషన్ ఇచ్చామని వివరించారు. స్మగ్లర్లను యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ను ప్రోత్సాహంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్ట్‌లను త్వరగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలకు మేలు జరిగే ఏ పథకాన్ని ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని, ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి పోలవరం పనులను పరిశీలించారని గుర్తుచేశారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పని చేస్తామని.. రైతు భరోసా కేంద్రాలు చివరి క్షణాల్లో నిర్మించారని అన్నారు. లోటు బడ్జెట్‌లో ప్రభుత్వం ఏర్పడినా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేశామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.



## ఎన్టీటీపీఎస్ ప్రమాదంపై విచారణ చేస్తాం: మంత్రి వాసంశెట్టి

**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ లో మంగళవారం తెల్లవారుజామున అర్ధరాత్రి బాయిలర్ నుంచి మంటలు చెలరేగి గాయపడిన ఇద్దరు కార్మికులను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి దేవినేని ఉమా పరామర్శించారు. అర్ధరాత్రి సమయంలో ఎన్టీటీపీఎస్ ఐదో దశలో బాయిలర్ ఆగిపోవడంతో కార్మికులు మరమ్మతులు చేపట్టారు. ఆ సమయంలో బూడిద నిల్వ తలుపులు ఒక్కసారిగా తెరుచుకున్నాయి. దీంతో మంటలు చేలరేగి ఓ ఉద్యోగి, మరో కాంట్రాక్టు కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం గొల్లపూడిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి బాధితులను పరామర్శించారు.

**ప్రమాదంపై ఆరా తీసిన మంత్రి..** ప్రమాదంలో గాయపడిన బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వాసంశెట్టి సుభాశ్ అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని ఎన్టీటీపీఎస్ ఉద్యోగులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు దురదృష్టకరమని మంత్రి అన్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వం అండగా ఉందని, వారి కుటుంబాలు అధైర్య పడొద్దని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రమాదవశాత్తూ ఎలాంటి ఘటనలు జరిగినా.. సీఎం చంద్రబాబు అండగా

2 లో

## కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి

- హోంమంత్రి అనిత

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** విజయవాడలో కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు కలెక్టర్, ఎస్పీ, విజయవాడ సీపీతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. డబ్బులు ఆశ చూపి కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు నిఘా పెట్టాలని చెప్పారు. బాధితుడి ఫిర్యాదుపై హోంమంత్రి ఆదేశాలతో పోలీసులు విచారణ చేపట్టారు.

విజయవాడ కేంద్రంగా ఇటీవల కిడ్నీ రాకెట్ ముఠా మోసాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్థిక ఇబ్బందులతో కిడ్నీ విక్రయానికి అంగీకరిస్తే.. కిడ్నీ తీసుకున్న తర్వాత డబ్బులు ఇవ్వకుండా తనను మోసం చేశారని గుంటూరు జిల్లా కొండా వెంకటప్పటయ్యకాలనీకి చెందిన బాధితుడు మధుబాబు వాపోయారు. ఈ మేరకు సోమవారం గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.



## ఎన్టీటీపీఎస్ ప్రమాదంపై విచారణ చేస్తాం మంత్రి వాసంశెట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటారని వాసంశెట్టి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మండలం బూదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలోని పరిశ్రమలు ఎప్పటికప్పుడు బాయిలర్లను తనిఖీ చేయాలని, కార్మికుల ప్రాణాలను కాపాడే బాధ్యత యాజమాన్యాలదే అని స్పష్టం చేశారు.

**గత ఐదేళ్ల బూడిద దోపిడీపై విచారణ చేస్తాం..** ఎన్టీటీపీఎస్ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయిస్తామని మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమా చెప్పారు. బాధితులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రారంభం చేసిన పాపాలే ఈ దుర్ఘటనకు కారణం అని దేవినేని విరుచుకుపడ్డారు. నట్టు, బోల్టు మార్చడానికి కూడా పది రూపాయలు వెతుక్కునే పరిస్థితికి థర్మల్ పవర్ స్టేషన్‌ను గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఐదేళ్లపాటు బూడిద దోచుకుని ఇబ్రహీంపట్నాన్ని బూడిద పట్టణంగా మార్చారని ఆయన మండిపడ్డారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ గా చెప్పుకునే వ్యక్తి థర్మల్ పవర్ స్టేషన్ల సీఈ స్థాయి అధికారులను శాసించాడు. క్వాలిటీ బూడిదను లోపల రాల్చుకొని సిమెంట్ ఫ్యాక్టరీలకు అమ్ముకుని కోట్లు దండుకున్నారు. గత ఐదేళ్లపాటు బూడిద ఎవరు దోచుకుతున్నారో విచారణ చేసి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాజీ మంత్రి దేవినేని ఉమా హెచ్చరించారు.

## పాఠశాల కోసం పాక నిర్మించిన గిరిజనులు..

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో అత్యధికంగా గిరిజనులు నివాసం ఉండడంతో ఈ గ్రామాన్ని గిరిజన గ్రామంగా పిలుస్తారని సమాచారం. అక్కడ పాఠశాల కోసం ఎలాంటి భవనాలు లేవు. దాంతో, కిండుగూడ గ్రామంలో గిరిజనులు శ్రమదానం చేసి బడి కోసం ఓ పూరి పాకను నిర్మించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. పాఠశాల కోసం పూరి పాక నిర్మించారని సోషల్ మీడియా ద్వారా తెలిసిందని, బడి కోసం గిరిజనులు చేసిన కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. కిండుగూడలో పాఠశాలకు పక్కా భవనం నిర్మిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## జగన్ హయాంలో భూ కుంభకోణాలపై డీజీపీకి ఫిర్యాదు



- **టీడీపీ నేత బుద్దా వెంకన్న**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ పై టీడీపీ కీలక నేత బుద్దా వెంకన్న మరోసారి సంచలన వ్యాఖ్యలు మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ రాష్ట్రంలో భారీ భూ కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వానికి అవసరంలేని భూమి కొనుగోలు చేసి వేల కోట్ల స్కాము తెరలేపారని సంచలన ఆరోపణలు చేశారు. జగన్ రాష్ట్రంలో కళ్లకు కనపడని కొత్త స్కామ్ చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో జరిగిన భూ కుంభకోణాలపై డీజీపీకి కంప్లైట్ చేశానని తెలిపారు. ఈ వ్యవహారాన్ని సీఐడీకి రిఫర్ చేస్తామని డీజీపీ హామీ ఇచ్చారని బుద్దా వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీఆర్ బాండ్లలో భారీ స్కామ్ జరిగిందని, దీనిపై సీఐడీతో విచారణ జరిపించాలని బుద్దా వెంకన్న ఇవాళ డీజీపీని కోరారు. ఈ మేరకు డీజీపీకి కలిసి వినతిపత్రం అందజేశారు. బుద్దా విజ్ఞప్తి పాజిటివ్ రెస్పాండ్ అయిన డీజీపీ.. టీడీఆర్ బాండ్ల ఇష్యూను సీఐడీ చేత విచారణ చేయిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. టీడీఆర్ బాండ్ల వ్యవహారంలోకి సీఐడీ ఎంటర్ కావడంతో ఈ కేసు ఎటు దారి తీస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. వైసీపీ హయాంలో సీఐడీ చంద్రబాబును అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే సీఐడీ చేత జగన్ ను బాబు సర్కార్ ఇరుకున పెట్టబోతుందా అన్న చర్చ ఏపీ పొలిటికల్ సర్కిల్స్లో జరుగుతోంది.

## ఈ నెల 16న ఏపీ కేబినెట్ సమావేశం



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జులై-16న జరగబోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి సచివాలయం మొదటి బ్లాక్‌లోని కేబినెట్‌లో హాలు వేదిక కానుంది. ఆరోజు ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమై.. మధ్యాహ్నం 01:30 వరకూ జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో కీలక విషయాలపై సుదీర్ఘ చర్చ జరగనుంది.

కేబినెట్ భేటీలో ముఖ్యంగా.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, ఎన్నికల హామీలపై చర్చించనున్నారు. దీంతో పాటు.. ఓట్ ఆన్ అకౌంట్‌పై ఇచ్చే ఆర్డినెన్స్‌కు సైతం కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. సూపర్ సిక్స్‌లోని కొన్ని పథకాలపై సుదీర్ఘ చర్చ జరిగే అవకాశముందని సమాచారం అందుతోంది. ప్రభుత్వం ఏర్పాటయ్యి నెలరోజులు కావస్తుండటంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనే భేటీలో ఎక్కువసేపు చర్చ జరుగుతుందని తెలుస్తోంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా ఇతర మంత్రులు పాల్గొననున్నారు. ఇప్పటికే కేబినెట్ భేటీకి సంబంధించి మంత్రులకు సమాచారం కూడా వెళ్లింది.

## రైతు బజార్లలో కందిపప్పు రూ.160కే: నాదెండ్ల



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలోని అన్నిరైతు బజార్లలో కందిపప్పు కిలో రూ. 160 చొప్పున విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం ఆయన విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కమిషనరేట్లో టోకు వర్తకులు, రైస్ మిల్లర్లు, సరఫరాదారులతో నిత్యావసర ధరల పెరుగుదలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే కందిపప్పు, బియ్యం పంపిణీ చేయడంపై చర్చించారు. ఈ నెల 11 నుంచి అన్ని రైతు బజార్లలోనూ నిర్ణయించిన రేట్ల ప్రకారమే సరకులు విక్రయించేందుకు వర్తకులు అంగీకరించారు. సమావేశంలో పౌరసరఫరాలశాఖ కమిషనర్ సిద్ధార్థజైన్, ఎండీ వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ దుర్మార్గుడు విద్యుత్ రంగాన్ని నాశనం చేశాడు

(మొదటి పేజీ తరువాయి)

అప్రతిష్టపాలు చేయడం వల్లే అధికారం కోల్పోయాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు ఒకప్పుడు 35 శాతం చూపించేవారు..తర్వాత నేను వచ్చాక ఆడిటింగ్ పెట్టడంతో 28 శాతానికి తగ్గించడంతో పాటు చివరకు 7 శాతానికి తీసుకొచ్చాం. 2014లో అధికారం చేపట్టాక 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉన్నా పవర్ మేనేజ్మెంట్ చేశాం. 2018 జనవరి నాటికి మిగులు విద్యుత్ సాధించాం. డిమాండ్ ను 6,784 మెగావాట్ల నుండి 9,453 మెగావాట్లకు పెంచాం. వినియోగాన్ని 40,174 మిలియన్ యూనిట్ల నుండి 54,555 మిలియన్ యూనిట్లకు పెంచాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ కోతలు విధించలేదు. టారిఫ్ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించాం. తలసరి వినియోగాన్ని 1,003 యూనిట్ల నుండి 1,234 కు పెంచాం. 17 శాతం తలసరి వినియోగాన్ని పెంచాం. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలైన ఐపీడీఎస్, డీడీయూజీజేవై, యుడిఏవైతో పాటు అందరికీ విద్యుత్ అనే కార్యక్రమాలు చేపట్టి కేంద్రం నుండి రూ. 5 వేల కోట్లను గ్రాంట్ కింద రాష్ట్రానికి తీసుకొచ్చాం. 2004కు ముందు ప్రపంచ బ్యాంక్ నుండి కూడా గ్రాంట్ తెచ్చాం. 2004 ముందు మేము తెచ్చిన సంస్కరణలే రాజశేఖర్ రెడ్డికి ఉపయోగపడ్డాయి." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మా హయాంలో 145 అవార్డులు సాధించాం :** "థర్మల్ యూనిట్స్ ను రెండింటిని కొత్తవాటిని తీసుకొచ్చాం. ఏపీ జెన్ కో సామర్థ్యాన్ని 4,114 నుండి 7,213 మెగా వాట్లకు పెంచాం. ట్రాన్స్ మిషన్ సామర్థ్యాన్ని 29,863 నుండి 46,987 మెగా ఓల్ట్ ఆంప్స్ కు పెంచాం. ఇన్ స్టాల్ రీ-ఎనర్జబుల్ కెపాసిటీ, సోలార్, విండ్ పవర్, జనరేషన్ కెపాసిటీని ఐదేళ్లలో పెంచాం. ట్రాన్స్ కో 12, జెన్ కో 27, ఈస్ట్రన్ పవర్ 48, ఎన్ఆర్ఈడీసీఏపీ 43, ఏపీఎస్పీడీసీఎల్ 9, ఇలా విద్యుత్ రంగంలో మొత్తం 145 అవార్డులు సాధించాం. విద్యుత్ వినియోగాన్ని ఉత్తమంగా అమలు చేసినందుకు ఈ అవార్డులు సాధించాం. 2019-24 మధ్య గత ప్రభుత్వం వినియోగదారులపై రూ. 32,166 కోట్ల భారం మోపింది. వీటీపీఎస్, కెటీపీఎస్ ఆలస్యం వల్ల రూ. 12,816 కోట్లు అదనంగా భారం పడింది. పోలవరం హైడ్రాలిక్ కాంట్రాక్ట్ మార్చడం వల్ల 2023కి పూర్తికావాల్సి ఉన్నా పూర్తి కాకపోవడంతో రూ. 4,737 కోట్లకు భారం పెరిగింది. సెకీ సోలార్ వల్ల, అప్పులు వడ్డీలు, పవర్ స్టేషన్ కెపాసిటీ తగ్గించడం,




నిలిపివేత కారణంగా మొత్తంగా రూ. 47,741 కోట్లు ప్రజలపై భారం పడింది. ఒక అసమర్థ ప్రభుత్వం ఉంటే ఏ విధంగా శాపంగా మారిందో ఇదొక కేస్ స్టడీ. ఈ అప్పులన్నీ ప్రజల నుండే చెల్లించాలి. పెట్టుబడి దారులకు నమ్మకం పోవడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ దెబ్బతింది. సోలార్ వాడుకుంటే కరెంట్ మనకు వచ్చేది..కానీ వాడకుండా రిజెక్ట్ చేశారు. వినియోగించని కరెంట్ కు కూడా కోర్టు ఆదేశాలతో రూ. 9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 21 విండ్, ఇతర ఒప్పందాలను రద్దు చేయడం వల్ల కూడా భారం పడింది. రాజధానిలో కాంట్రాక్ట్ వర్క్ రూ. 1315 కోట్లుకు గాను రూ. 406 కోట్లు ఖర్చు అయింది. ఆ పనులు రద్దు చేయడం వల్ల రూ. 281 కోట్లు అదనంగా భారం పడుతోంది. హిందూజా ప్రాజెక్ట్ షెడ్యూల్ కాకపోవడం సుప్రీంకోర్టుకు వెల్లడంతో రూ. 1,235 కోట్లు, విండ్-సోలార్ విద్యుత్ ఉత్పత్తిని వెనక్కి తీసుకోవడంతో అదనంగా రూ. 500 కోట్లు భారం పడడంతో పాటు రూ. 16,699 కోట్లు టారిఫ్ పెరిగింది. ట్రూ అప్ ఫ్యూయల్ పేరిట రూ. 5,886 కోట్లు, ట్రూ అప్ ఛార్జెస్ కింద రూ. 3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ కింద రూ. 5,604 కోట్లు ఇలా అన్నీ కలిపి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం వేశారు. ట్రూ అప్, ఫ్యూయల్ పదాలన్నీ కొత్తగా వింటున్నా. గత ప్రభుత్వం మోపిన భారం పేదలపైనే ఎక్కువ పడింది. 1.53 కోట్ల కుటుంబాలు ఇబ్బంది పడ్డాయి. రూ. 17,137 కోట్లు ట్రూ అప్, ఫ్యూయల్ లో ఇంకా పెండింగులో ఉన్నాయి. నెలకు 50 యూనిట్లు వాడేవారికి రూ. 101 నుండి రూ. 199లకు ఛార్జీలు పెరిగాయి. 300 యూనిట్లు వాడే వారికి రూ. 1573 నుండి రూ. 2,037కు భారం పెరిగింది. పెత్తందారు అని మాట్లాడుతాడు..ఆ పెత్తందారు చేసిన ఘనకార్యానికి పేదలు చితికిపోయిన పరిస్థితి ఏర్పడింది. అంతకుముందున్న రుణాలు రూ. 62,826 కోట్లు.. ఐదేళ్లలో రూ. 1,12,422 కోట్లకు పెంచారు. ప్రభుత్వ సబ్సిడీ బకాయిలు కూడా పెరిగాయి. రూ. 7,680 కోట్ల నుండి రూ. 12,681 కోట్ల సబ్సిడీ పెండింగులో ఉన్నాయి. ప్రభుత్వ శాఖల్లో రావాల్సిన బకాయిలు కూడా రూ. 5,265 నుండి రూ. 15,157 కోట్లకు పెరిగింది. తెలంగాణ నుండి రూ. 7,300 కోట్లు బకాయిలు ఉన్నాయి. బకాయిల రూపంలో మొత్తం రూ. 52 వేల కోట్లు రావాల్సి ఉంది.' అని సీఎం వివరించారు.

**నా జీవితంలో చూడనంతగా విధ్వంసం**

"వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసిన వ్యక్తులకు పరిపాలించే అర్హత ఉందా.? అలాంటి వారిని సపోర్టు చేస్తారా? వీటీపీఎస్ 55 నెలలు ఆలస్యం చేయడం వల్ల రూ. 2,029 కోట్లు, కృష్ణపట్నంను కూడా 44 నెలలు ఆలస్యం చేయడం వల్ల రూ. 2,035 కోట్లు అదనంగా ఖర్చు అవుతోంది. రూ. 3,800 కోట్లతో 17 వేల మెగా యూనిట్లు కొనుగోలు చేశారు. మొత్తంగా రూ. 12,816 కోట్లు అదనపు భారం పడింది. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల కారణంగా అదనంగా రూ. 12,250 కోట్లు భారం పడింది. మా హయాంలో డిస్కమ్స్‌కు 'ఎ'రేటింగ్ వస్తే గత ప్రభుత్వంలో సీ లు, డీలు వచ్చాయి. రేటింగ్ బాగుంటే రుణాలు ఇస్తారు..కానీ రేటింగ్ తగ్గడంతో వడ్డీ రేట్ 1.11 శాతం పెరగడంతో ఐదేళ్లలో రూ. 2,442 కోట్ల భారం పడింది. విద్యుత్ సంస్థలోని డబ్బులు కూడా బేవరేజ్ కార్పొరేషన్‌కు మళ్లించారు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ కూడా వారికి తెలియకుండా మళ్లించారు. లోయెస్ట్ పవర్ వల్ల గ్రోత్ రేట్ తగ్గింది. ఎనర్జీ రంగంలో మార్పులు వస్తున్నాయి. అన్నింటినీ అధ్యయనం చేయాలి. 3.0 విద్యుత్ సంస్కరణలో ఎలా రీ స్ట్రక్చర్ చేయాలో ఆలోచిస్తున్నాం. నా జీవితంలో వ్యవస్థలు ఇంతలా విధ్వంసం అవ్వడాన్ని ఎప్పుడూ చూడలేదు. 2014లో ఉన్న విద్యుత్ కొరతను అధిగమించి ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందించాం. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు భారం లేకుండా చేయాల్సి ఉంది. వీలైనంత త్వరగా విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతాం. విద్యుత్ రంగం శ్వేతపత్రం చాలా ముఖ్యమైంది." అని సీఎం అన్నారు.

**సరిగా పని చేయకపోతే చర్యలు తప్పవు :** "ఒక దుర్మార్గుడు చేసిన పనికి విద్యుత్ రంగం నాశనమైంది. మద్యం పై ఆదాయాన్ని చూపి అప్పులు తెచ్చారు. ప్రభుత్వ భూములు తాకట్టు పెట్టారు. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో చూడని దుర్మార్గ పాలనను గత ఐదేళ్లలో చూశాను. అధికారులు ఎవరు సరిగా పని చేయకపోయినా చర్యలు ఉంటాయి. కొందరు రికార్డులు కూడా సరిగా లేకుండా చేశారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండకూడదు..నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందించాలి. నాకు ఒక్క ఫిర్యాదు రావడానికి కూడా వీల్లేదు. అన్ని రంగాల కంటే విద్యుత్ రంగంలో పని చేసే వారికే జీతాలు ఎక్కువ ఉంటాయి...తద్వారా ప్రజల కోసం పని చేయాలి. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేస్తే ఇల్లు, పొలాలకు వినియోగించుకుని కూడా ప్రభుత్వానికి కూడా విక్రయించుకోవచ్చు. రానున్న రోజుల్లో ఇవన్నీ పరిశీలిస్తాం. తెలంగాణ నుండి రావాల్సిన విద్యుత్ బకాయిలను కమిటీ చూసుకుంటుంది. రాజకీయ ముసుగులో కరుడుగట్టిన నేరస్తులు వ్యవస్థకు ఛాలెంజ్ గా మారారు. ఐదేళ్లుగా దోచిన సొమ్ముతో ఏ వ్యవస్థనైనా కొనగలిగే స్థాయిలో ఉన్నారు. మా ప్రభుత్వం ఎవరు తప్పు చేసినా, రాజకీయ ముసుగులో బెదిరింపులకు దిగినా బెదరదు. ఆదాయం పెంచాలి...పెంచిన ఆదాయం ప్రజలకు ఖర్చు చేయాలి. ప్రజాస్వామ్యం, ప్రజలు, కోర్టులు ఉన్నాయి...ఉన్నట్టుండి ఏదన్నా చేయాలంటే పెట్టుబడిదారులు రాష్ట్రానికి రారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు..ఖజానాలో డబ్బులు లేవు. ఢిల్లీ పర్యటనలో కూడా కేంద్ర మంత్రులను సహకరించాలని కోరాను. ఇప్పుడు ప్రజలంతా సంతోషంగా ఉన్నారు...వైసీపీ నేతలకే కడుపుమంటగా ఉంది." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు

# రైతులకు అండగా ఉందాం ... వ్యవసాయాన్ని పండుగలా చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడే MSME రంగానికి 2023-24 ఏడాదిలో రూ. 69,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఈ ఏడాది ఏకంగా రూ. 87,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అలాగే గృహ నిర్మాణానికి రూ. 11,500 కోట్లు రుణాలు, సాంప్రదాయేతర ఇంధన సెక్టార్ కు రూ. 8,000 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు.

**5 ప్రధాన అంశాలపై ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ**

గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని...మళ్లీ గాడిన పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని..వాటిని నెరవేర్చేందుకు తీసుకుంటున్న చర్యలకు బ్యాంకులు చేయూతనివ్వాలని చంద్రబాబు అన్నారు. వ్యవసాయ రంగంలో సాగు ఖర్చులను తగ్గించాల్సిన అవసరం ఉందని...దీనిపై ప్రభుత్వం, బ్యాంకులు కలిసి పని చేయాలని సిఎం అన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు రుణాల విషయంలో ఉన్న ఆంక్షలను తొలగించి వారు సులభంగా రుణాలు పొందే పరిస్థితి కల్పించాలని చంద్రబాబు అన్నారు. పలు కీలక అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం, బ్యాంకులు కలిసి పని చేయాలన్నారు. దీని కోసం మంత్రులు, బ్యాంకర్లు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 5 అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి,



అమలు చేసేందుకు ఈ కమిటీ పనిచేస్తుందని సిఎం పేర్కొన్నారు. సంపద సృష్టించే రంగాలకు బ్యాంకులు ప్రోత్సాహం ఇచ్చే అంశంపై బ్యాంకులు ఫోకస్ పెట్టాలని అన్నారు. డిజిటల్ లావాదేవీల్లో ఏపి ప్రభుత్వం మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఉందని....రానున్న రోజుల్లో నెంబర్ 1గా నిలిచే ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. డిజిటల్ చెల్లింపులను బ్యాంకులు కూడా ప్రోత్సహించాలని చెప్పారు. దీని వల్ల అవినీతి తగ్గుతుందని... ప్రొడక్టవిటీ పెరుగుతుందని చంద్రబాబు తెలిపారు. పేదరికం నిర్మూలన విషయంలో ప్రభుత్వం కొత్తగా పి 4 విధానం తీసుకువస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల విషయంపైన సబ్ కమిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. యువత స్కిల్ పెంచడంపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని...స్కిల్ డెవలప్ మెంట్ కు తీసుకోవాల్సిన చర్యలపై సబ్ కమిటీ స్టడీ చేయాలని సిఎం సూచించారు. ఇకపోతే సంపద సృష్టించే, జిఎస్ డిపి పెంచే రంగాలకు బ్యాంకుల ప్రోత్సాహం అవసరమన్న దానిపైనా ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయంలో సబ్ సమితీ చర్చిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాల్లో సత్వర నిర్ణయాలు, మెరుగైన ఫలితాలు సాధించే విధంగా మంత్రులు, బ్యాంకర్లు, ఆయా రంగాల నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు.

సమావేశంలో వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... హార్టికల్చర్, ఆక్వా కల్చర్ కు బ్యాంకులు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో హార్టికల్చర్ పూర్తిగా నాశనం అయ్యిందని... తిరిగి నిలబెడితే రైతులకు మేలు జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమ వృద్ధి చెందేలా ఆవులు, గేదెలు కొనుగోలుకు బ్యాంకులు ఆంక్షలు లేకుండా రుణాలు ఇవ్వాలని సూచించారు. కౌలు రైతులకు రుణం అందడం చాలా కష్టంగా మారిపోయిందని తెలిపారు.

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ....93 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని.... కొత్త ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అనేక ఆశలను తీర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని... అయితే వీటికి బ్యాంకు సహకారం అవసరమన్నారు. బ్యాంకులు రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ట్రస్టెడ్ పార్ట్ నర్స్ కావాలన్నదే చంద్రబాబు గారి అభిప్రాయమని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కరువు ప్రాంతంలో సిరులు పండించిన చంద్రబాబు ఆలోచనలకు బ్యాంకులు బాసటగా నిలవాలని సూచించారు. అంతా డబుల్ డిజిట్ గ్రోత్ గురించి మాట్లాడుతుంటే... సిఎం చంద్రబాబు ఎకానమీని డబుల్ చేయాలనే ఆలోచనలతో పని చేస్తున్నారని అన్నారు. సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ రుద్ర, ఎస్.ఎల్.బీసీ కన్వీనర్ సీ.వి.ఎన్ భాస్కర్ రావు, ఇతర బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ సైకోలతో తస్మాత్ జాగ్రత్త..!!


- **చిన్నారుల ఫోటోలు, వీడియోలు షేర్ చేసే తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి**
- **మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల లక్ష్మి సూచన**
- **యూట్యూబర్ ప్రణీత్ హన్మంతు ఛానెల్ వ్యాఖ్యలపై కమిషన్ ఆగ్రహం**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** సోషల్ మీడియా ప్రపంచం నిర్దాక్షిణ్యంగా, ప్రమాదకరంగా మారిందని.. దాన్ని నియంత్రించడం కష్టం కాబట్టి పిల్లల ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసే తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి గజ్జల వెంకట లక్ష్మి సూచించారు. ఓ చిన్నారి తన తండ్రితో ఆడుకుంటున్న వీడియోపై ప్రణీత్ హన్మంతు అనే యూట్యూబర్, అతడితోపాటు మరో ముగ్గురు కలిసి.. వికృతమైన లైంగిక కోణంలో వక్రదృష్టితో చూస్తూ సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా సోషల్ మీడియా వేదికగా దారుణ వ్యాఖ్యలు చేశారు. వారిపై తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనమైన ఈ ఉదంతం పై ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి గజ్జల వెంకట లక్ష్మి మంగళవారం తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సోషల్ మీడియా సైకోలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఇలాంటి రాక్షస వికృత చర్యలను ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. డార్క్ కామెడీ పేరిట సామాజిక మాధ్యమాలలో ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్న అతడి ప్రవర్తన అసహ్యకరం, అత్యంత ప్రమాదకరమని గజ్జల లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ కంటెం ట్‌పై ప్రభుత్వాలు నియంత్రణ విధించే సమయం ఆసన్నమైందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సచివాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి డా. డోలా

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మంగళవారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంత్రిని కలిశారు. చాలా ఏళ్ల నుంచి వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నామని తమను ఆప్కోస్ లో చేర్చాలని మంత్రికి విన్నవించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో ఫోన్ లో మాట్లాడారు. పలువురు బీసీ సంఘం ప్రతినిధులు పేద బడుగు



బలహీన వర్గాల విద్యార్థులకు ఏపీ స్టడీ సర్కిల్ సెంటర్లలో ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇప్పించాలని మంత్రిని కోరారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని మంత్రిని కోరారు.

## 'భోగాపురం పనులు' పరిశీలన..

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌పై కేంద్ర మంత్రులకు మంచి నమ్మకముందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్, ఆంధ్రుల హక్కు అయిన.. విశాఖ ఉక్కు అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలు నిర్ణయం తీసుకుంటారని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు స్పష్టం చేశారు.

## విద్యుత్ షాక్ తో దంపతులు మృతి ముగ్గురు ఉద్యోగులు సస్పెండ్

**విజయనగరం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** విజయనగరం జిల్లాలో కరెంటు షాక్‌తో దంపతులు మరణించిన ఘటనను ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనిపై వేగంగా విచారణ జరిపిన ప్రభుత్వం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని నిర్ధారించింది. దీంతో బాధ్యులైన ముగ్గురు విద్యుత్ అధికారులను సస్పెండ్ చేసింది. వరాల్లోకి వెళ్తే.. మెంటాడ గ్రామానికి చెందిన కోరాడ ఈశ్వరరావు శుక్రవారం ఉదయం తమ పొలానికి నీటిని మళ్లించేందుకు వెళ్లాడు. అయితే అక్కడ విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ వైర్లు పొలం కింద పడిపోయి ఉన్నాయి. వాటిని గమనించకుండా ఈశ్వరరావు నీటిని మళ్లించేందుకు వెళ్లగా కరెంట్ షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే కిందపడి మరణించాడు. పొద్దున ఎప్పుడో పొలానికి వెళ్లిన భర్త ఇంటికి రాకపోవడంతో కంగారుపడిన ఆదిలక్ష్మి పొలానికి వెళ్లింది. అక్కడ విగతజీవిగా పడివున్న భర్తను లేపేందుకు వెళ్లి.. ఆమె కూడా విద్యుదాఘాతానికి గురై మరణించింది. అయితే ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత నెల 14వ తేదీనే విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ వైర్లు పొలంలో పడిపోయాయని.. దీనిపై స్థానిక లైన్‌మెన్‌కు చెప్పినా పట్టించుకోలేదని మెంటాడ గ్రామస్తులు మండిపడ్డారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే దంపతులు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసేదాకా మృతదేహాలను తరలించేదే లేదంటూ మృతుల బంధువులు ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు కలుగజేసుకుని వారికి సర్ది చెప్పారు.

కాగా, విద్యుత్ షాక్‌తో దంపతులు మృతి చెందిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా స్పందించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకుంటుందని హామీ ఇచ్చిన ఆయన.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే విచారణ జరిపిన ఉన్నతాధికారులు.. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. దీనికి బాధ్యులైన ముగ్గురు విద్యుత్ సిబ్బందిని సస్పెండ్ చేశారు.

# తెలంగాణా వార్తలు

## బతుకమ్మ చీరలతో బతుకుదెరువు



**హైదరాబాద్:** నేతన్నలకు ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ సర్కార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హితవు పలికారు. ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఆయన మంగళవారం పోస్టు చేశారు. అనాలోచిత నిర్ణయాలకు కాంగ్రెస్ స్వస్తి చెప్పాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతలపై కక్ష గట్టి వారి ప్రాణాలు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతల ఆత్మహత్యలు నివారించి వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్‌తోనే వారి బతుకులు బాగు పడతాయని చెప్పారు.

**ఏడేండ్లపాటు ఉపాధి కల్పించాం..**

ఏడేళ్ల పాటు కొనసాగిన ఈ బతుకమ్మ చీరల ఆర్డర్ల కారణంగా రాష్ట్రంలో చేనేతలు, నేతన్నల ఆత్మహత్యలు ఆగిపోయాయని గుర్తు చేశారు. ఏటా రూ. 350 కోట్ల బడ్జెట్‌తో బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి చీరలను పంపిణీ చేసేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ సదుద్దేశంతో చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కారణంగా పేద మహిళలకు పండుగ పూట ప్రభుత్వ కానుకగా చీర అందేదన్నారు. అదే విధంగా చేనేత కార్మికులు, నేతన్నలు అనుబంధంగా ఎంతో మంది ఉపాధి పొందేవారన్న పేర్కొన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేసిన కారణంగా ఇప్పటికే పది మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత చర్యలు మాని వెంటనే బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

## బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవ సంబురం



**బల్కంపేట :** బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి 27చీరలు, స్వామివారికి 11 పంచెలతో అలంకారం చేశారు. స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి కొండా సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు బల్కంపేట ఎల్లమ్మను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణానికి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి హాజరయ్యారు.

# పాలుమూరుకు మహర్దశ

## రూ 396.09 కోట్లతో అభివృద్ధి పనులకు రేవంత్ శ్రీకారం

**మహబూబ్‌నగర్ ( జర్నలిస్ట్ ఫైల్ ):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం హోదాలో తొలిసారి మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ. 396.09 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ. 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, అలాగే రూ. 13.44 కోట్లతో ఎస్టీపీ భవనానికి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు, ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 10కోట్లతో బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..

**దేవరకద్రలో డిగ్రీ కాలేజీ భవనం..**

దేవరకద్రలో రూ. 6.1కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ రూరల్ లో రూ. 3.25 కోట్లతో చేపట్టనున్న కేజీవీబీ భవన నిర్మాణానికి, గండీడ్ లో రూ. 6.2 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ. 37.87 కోట్లతో సీసీ రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు,



రూ. 276.80 కోట్లతో ఎస్టీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

**పాలమూరులో వన మహోత్సం.. మొక్కలు నాటిన రేవంత్**

అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం, జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై సమీక్షించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఐదుగురు కలెక్టర్లు, ఇతర అధికారులు సీఎం సమీక్షలో పాల్గొన్నారు.

## కేటీఆర్ చర్చకు రెడీనా.. బలమూరి వెంకట్ సవాల్

**హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ):**: విద్యార్థి, నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో కనీసం సమస్యలు కూడా వినలేదని, తమ పాలనలో అందరి సమస్యలు విని పరిష్కరిస్తున్నామని తెలిపారు. జీవో 46,317 సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ వేసి సమస్య పరిష్కారం చేస్తున్నామని వివరించారు. గతంలో 1-8-2023 టెట్ నోటిఫికేషన్ వచ్చిందని.. 15-09-2023 పరీక్ష నిర్వహించారని చెప్పారు. గత ప్రభుత్వం 6-9-2023 డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో బలమూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు.

"20-11-2023 పరీక్ష అన్నారు ఎన్నికలు రాగానే పరీక్షలు పెట్టలేదు. 5500 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. మా ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీతో 11,062 పోస్టులకు మెగా డీఎస్సీ ప్రకటించాము. ఇప్పుడు టెట్ పరీక్ష కోసమే డీఎస్సీని పోస్ట్ పోన్ చేశాం. ఉద్యోగాలు ఇవ్వమంటారా పోస్ట్ పోన్ చేయాలా మీరే చెప్పాలి. మాజీ మంత్రి కేటీఆర్ ఏ పరీక్ష ఎప్పుడు పెట్టాలో అసలు మీకు క్లారిటీ ఉందా..? గతానికి ఇప్పటికీ పోస్టులు పెంచింది నిజం కాదా...? మీరు డీఎస్సీ 5,500 పోస్టులు ఇస్తే మేము 11,000 పోస్టు లు రిలీజ్ చేశాం. పదేళ్ల మీ పాలనలో ఒక్క గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేదు. పది, ఇంటర్, ఇలా ఏ పరీక్ష పెట్టిన పేపర్ లీకేజీలు చేసిన మీరా మా గురించి మాట్లాడుతున్నారు.

జాబ్ క్యాలెండర్‌లో భాగంగా మిగతా డీఎస్సీ పోస్టులను భర్తీ చేస్తాం. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు మిమ్మలని ఆగం చేస్తున్నారు మీరు ఆగం కాకండి. బీఆర్ఎస్ నేతలకు పదవులు పోయాయి కాబట్టి ఇవన్నీ చేస్తున్నారు. ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్క విద్యార్థి గురించి మేము ఆలోచన చేస్తాం. పదేళ్ల కాలంలో మీరు ఏమి చేశారో చర్చ పెట్టండి. మేము ఆ చర్చకు రెడీ..పదేళ్లలో మీరు చేసిన పనులపై మీ చెల్లె జైల్లో నుంచి బయటికి వచ్చాక మండలిలో చర్చ పెట్టండి చర్చకు మేము రెడీ" అని బలమూరి వెంకట్ సవాల్ విసిరారు

# ప్రొటోకాల్ రగడ.. అలిగి గుడిబయటే కూర్చున్న మంత్రి, మేయర్



**హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ):** తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని, ఇక్కడి ప్రజల ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటి చెప్పే పండుగల్లో బోనాలు ఒకటి. ఈ పండుగను ఎంతో ఘనంగా నగరవాసులు జరుపుకుంటున్నారు. ఇక నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కల్యాణంను చూడటానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివస్తున్నారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది కానీ.. ప్రొటోకాల్ రగడ నెలకొంది. పట్టు వస్త్రాలు సమర్పించడానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో పొన్నం తీవ్ర అసహనానికి లోనయ్యారు.

**అలిగి.. ఆలయం బయటే..!** ఈ ప్రొటోకాల్ వివాదంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి అలకబూనారు..! అసహనంతో ఆలయం బయటే కూర్చుని ఒకింత నిరసన తెలిపినట్లు చేశారు. ఈ క్రమంలోనే తోపులాట కూడా జరిగింది. దీంతో మేయర్‌కు గాయాలయ్యాయి కూడా. కనీసం ప్రొటోకాల్ ప్రకటించడానికి మీకొచ్చిన ఇబ్బందేంటి..? అని ఆలయ అధికారులను మంత్రి ప్రశ్నించారు. చివరికి అధికారులు రంగంలోకి దిగి ఒకటికి రెండుసార్లు నచ్చచెప్పడంతో మంత్రి, మేయర్ అలక వీడారు. అనంతరం కల్యాణోత్సవంలో పొన్నం, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రభుత్వం తరఫున అమ్మవార్లకు అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తుండడంతో ఆలయ అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఆలయం చుట్టుపక్కల ప్రధాన రహదారులు మూసివేశారు. అంతా ఓకేగానీ ప్రొటోకల్ విషయంలో మాత్రం రగడ నెలకొంది. **అబ్బే.. అలగలేదు..** అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళ్లినప్పుడు ఆలయ అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిలు అలకబూనారు.! అంతేకాదు.. ఆలయం బయట అరుగు మీదే కూర్చుండి పోయారు.! ఈ క్రమంలో అధికారులపై అసహనం, కోపంతో మంత్రి ఊగిపోయారనే టాక్ కూడా నడిచింది. అయితే అసలేం జరిగిందనే దానిపై మంత్రి, మేయర్ ఇద్దరూ ఫుల్ క్లారిటీ ఇచ్చుకున్నారు.

తాను అలిగినట్లు వస్తున్న వార్తలను పొన్నం ఖండించారు. 'నేను అలగలేదు. మహిళలు వెళ్లే సమయంలో తోపులాట జరిగింది. మేయర్ విజయలక్ష్మి కూడా తోపులాటలో ఇబ్బంది పడ్డారు. తోపులాట నిలువరించేందుకు కొద్దిసేపు ఆగి అధికారులతో మాట్లాడాం. తోపులాట జరుగుతుంటే ఏం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించాం. అమ్మవారి భక్తులం ఎందుకు అలుగుతాము..?. మహిళా రిపోర్టర్‌కు ఎదురైన చేదు అనుభవానికి క్షమాపణ చెబుతున్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం' అని పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు.

**మేం అలగడమేంటి..?** ఇదే ఘటనపై మేయర్ కూడా స్పందించారు. 'మా ప్రభుత్వంలో మాపై మేము ఎందుకు అలుగుతాము..?. తోపులాట వల్ల మహిళలు ఇబ్బంది పడుతున్నామని బయటే ఆగాం. అధికారులతో మాట్లాడి క్రౌడ్ మేనేజ్ చేయించాం. అమ్మవారి ముందు అలగడం ఉండదు' అని విజయలక్ష్మి ఘటనపై వివరించారు. కాగా.. తోపులాటలో మేయర్‌కు గాయాలు కూడా అయినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అటు మంత్రి, ఇటు మేయర్ ఇద్దరూ అధికారులపై రుసరుసలాడారని.. దీంతో ఇది పెద్ద బర్నింగ్ టాపిక్ అవ్వడంతో ఇలా మీడియా ముందుకు వచ్చారనే విమర్శలు అయితే గట్టిగానే వస్తున్నాయి.

## హత్రాస్ తొక్కిసలాటకు నిర్వాహకులదే పూర్తి బాధ్యత



**లక్నో :** హత్రాస్ తొక్కిసలాటకు ఈవెంట్ నిర్వాహకులదే పూర్తి బాధ్యత అని సిట్ తన దర్యాప్తులో పేర్కొంది. హత్రాస్ తొక్కిసలాట ఘటనపై సిట్ మంగళవారం యుపి ప్రభుత్వానికి దర్యాప్తు నివేదికను సమర్పించింది. గతవారం బోలేబాబా అలియాస్ సూరజ్‌పాల్ నిర్వహించిన కార్యక్రమంలో తొక్కిసలాటలో 121 మంది మరణించిన సంగతి తెలిసిందే. సిట్ నివేదికలోని వివరాలను సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

ప్రత్యక్ష సాక్షులు, ఇతర సాక్ష్యాల ఆధారంగా ఈ తొక్కిసలాటకు ఈవెంట్ నిర్వాహకులను ప్రాథమికంగా బాధ్యులను చేసినట్లు సిట్ ప్రాథమిక విచారణలో పేర్కొంది. అయితే ఈ ఘటన వెనుక కుట్ర లేదని తోసిపుచ్చలేమని, సమగ్రదర్యాప్తు అవసరమని పేర్కొన్నట్లు ఆ అధికారి తెలిపారు. వాస్తవాలను కప్పిపుచ్చి నిర్వాహకులు అనుమతి తీసుకున్నారని తెలిపింది. షరతులను పాటించలేదని, పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలకు సరైన, తగిన విధంగా సదుపాయాలు ఏర్పాటు చేయలేదని వెల్లడించింది. ఆర్గనైజింగ్ కమిటీతో సంబంధం ఉన్న వ్యక్తులు దోషులని, వారే కార్యక్రమంలో గందరగోళం సృష్టించారని తెలిపింది. పోలీసు ధృవీకరణ లేకుండా వాలంటీర్లను నియమించుకున్నారని పేర్కొంది. బారికేడ్లను ఏర్పాటు చేయలేదని, ఘటన అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు పారిపోయారని తెలిపింది. తగిన భద్రతా ఏర్పాట్లు చేయకుండానే బోలేబాబాను ప్రజలను కలిసేందుకు నిర్వాహకులు అనుమతించారని నివేదికలో తెలిపింది.

స్థలం లేదా ప్రదేశాన్ని తనిఖీ చేయకుండానే ఆధ్యాత్మిక కార్యక్రమానికి యంత్రాంగం అనుమతిచ్చిందని నివేదికలో పేర్కొంది. స్థానిక యంత్రాంగం, పోలీస్ అధికారులు ఈ కార్యక్రమాన్ని తేలిగ్గా తీసుకున్నారని, సీనియర్ అధికారులకు కూడా సమాచారం ఇవ్వలేదని తెలిపింది. వేదికను పరిశీలించకుండానే సికంద్రరావు సబ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ కార్యక్రమానికి అనుమతి ఇచ్చారని నివేదిక పేర్కొంది. సికంద్రరావుకి చెందిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సిట్ పేర్కొంది. వీరిలో ఎస్‌డిఎం, సర్కిల్ అధికారి, సికంద్రరావు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ, తహసీల్దార్, కచోరా, పోరా పోలీస్ ఔట్‌పోస్ట్ ఇన్‌చార్జిల పేర్లను నివేదికలో చేర్చింది. ఈనివేదికను పరిగణనలోకి తీసుకున్న యుపి ప్రభుత్వం ఎస్‌డిఎం, ఎస్‌హెచ్‌ఒ, సర్కిల్ ఆఫీసర్, తహసీల్‌దార్‌లను సస్పెండ్ చేసింది.

ఈ ఘటనపై అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆగ్రాజోన్) అనుపమ్ కులశ్రేష్ట, అలీఘర్ డివిజనల్ కమిషనర్ వి. చైత్రలతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి బ్రిజేష్ కుమార్ శ్రీవాస్తవ, రిటైర్డ్ ఐపిఎస్ హేమంత్ రావ్ నేతృత్వంలోని ప్రత్యేక జ్యుడీషియల్ కమిషన్ కూడా ఈ కేసుపై దర్యాప్తు చేపడుతోంది.

## చిన్న పిల్లలు చనిపోతున్నారు.. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** తన రష్యా పర్యటనలో భాగంగా.. ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్రవాదంపై నిప్పులు చెరిగారు. గత 40-50 సంవత్సరాల నుంచి భారతదేశం ఈ క్రూరత్వాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. ఉగ్రవాదం అనేది ఎంతో భయంకరమైందని చెప్పారు. అందుకే.. మాస్కోలో గానీ, డాగేస్తాన్‌లో గానీ ఉగ్ర సంఘటనలు జరిగినప్పుడు.. ఆ బాధ ఎంత తీవ్రమైందో తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు.

యుద్ధమైనా, ఘర్షణలైనా, ఉగ్రదాడులైనా.. మానవత్వంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణనష్టం జరిగినప్పుడు ఎంతో బాధ కలుగుతుందని ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా.. అమాయక పిల్లలు చనిపోవడం చూస్తే గుండె తరుక్కుపోతుందని, ఆ బాధ మాటల్లో వర్ణించలేనిదని తెలిపారు. దీనిపై



ఇదివరకే మీతో (పుతిన్‌ని ఉద్దేశిస్తూ) చర్చించానని ఆయన గుర్తు చేశారు. తాను అన్ని రకాల ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నానని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌తో యుద్ధం అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చారు. ఎలాంటి సమస్యలైనా పరస్పర దాడులతో, యుద్ధంతో పరిష్కరించలేమని.. చర్యలు, దౌత్యమే మార్గాలని సూచించారు.

**ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోదీ**

"ఉక్రెయిన్ యుద్ధంపై ఓపెన్ మైండ్‌తో చర్చించడం సంతోషంగా ఉంది. యుద్ధంపై ఒకరి ఆలోచనలు మరొకరు గౌరవంగా విన్నాం. శాంతి పునరుద్ధరణ కోసం అన్ని విధాల సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. ఇందుకు భారత్ కట్టుబడి ఉందని ప్రపంచానికి హామీ ఇస్తున్నాను" అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో.. గత ఐదేళ్లలో ప్రపంచం ఆహారం, ఇంధనం, ఎరువల సంక్షోభాన్ని ఎదుర్కొంటే.. భారత్-రష్యా స్నేహం, ఇరుదేశాల మధ్య సహకారం వల్ల భారత్‌లోని రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని అన్నారు. భారత్-రష్యా మధ్య ఇంధన ఒప్పందం.. ప్రపంచ మార్కెట్ స్థిరత్వాన్ని అందించిందని తెలిపారు.

## యువతకు ఉపాధి లేకుండా చేయడమే మోడీ లక్ష్యం

**న్యూఢిల్లీ :** యువతకు ఉపాధి లేకుండా చేయడమే మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం ధ్వజమెత్తారు. నిరుద్యోగంపై వెలువడిన పలు సర్వేలను ఉదహరిస్తూ బిజెపి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. నిరుద్యోగంపై సిటీగ్రూప్ ఇచ్చిన స్వతంత్ర ఆర్థిక సర్వేను కూడా మోడీ ప్రభుత్వం ఖండించవచ్చని ఎద్దేవా చేశారు. అయితే ప్రభుత్వ నివేదికను ఎలా తిరస్కరిస్తారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా కోట్లాది మంది యువకుల కలలను చిన్నాభిన్నం చేసిన బాధ్యత మోడీ ప్రభుత్వానిదేనన్నది నిజమని స్పష్టం చేశారు.

**భారత దేశంలో ఉపాధి పోకడలు**

నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ ప్రకారం.. తయారీ రంగంలో అన్‌ఇన్‌కార్పోరేటెడ్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ వార్షిక నివేదిక ప్రకారం.. 2015-2023 మధ్య ఏడేళ్లలో చట్టబద్ధం కాని సంస్థల్లో 54 లక్షల ఉద్యోగాలు పోయాయి. 2010-11లో భారతదేశవ్యాప్తంగా 10.8 కోట్ల మంది ఉద్యోగులు తయారీ రంగంలో, వ్యవసాయేతర ఎంటర్‌ప్రైజెస్‌లో ఉద్యోగులు పనిచేశారు. 2022-23 నాటికి ఈ సంఖ్య 10.96 కోట్లకు చేరింది. అంటే 12ఏళ్లలో 16 లక్షల స్వల్ప పెరుగుదల నమోదైందని అన్నారు.

పట్టణాల్లో నిరుద్యోగ రేటు ఈ ఏడాది నాలుగవ త్రైమాసికంలో 6.7 శాతంగా ఉన్నట్లు పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) వెల్లడించిందని



అన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) డేటాను చూపుతూ మోడీ ప్రభుత్వం అధికారిక రంగంలో ఉపాధి కల్పనకు గండికొట్టింది. అయితే డేటా వాస్తవమేనని భావించినప్పటికీ.. 2023లో కొత్త ఉద్యోగాల్లో 10 శాతం క్షీణత కనిపించిందని అన్నారు.

**నిరుద్యోగ డేటా**

నిరుద్యోగం పెరుగుదల , విద్యావంతులలో అధిక నిరుద్యోగం, శ్రామిక శక్తిలో మహిళల తక్కువ భాగస్వామ్యం దేశంలో ప్రబలంగా ఉందని ప్రభుత్వ సమాచారాన్ని విశ్లేషించిన అనంతరం ఐఐఎం లక్నో విడుదల చేసిన సర్వేలో పేర్కొంది. స్వతంత్ర ఆర్థిక నివేదికలను మోడీ ప్రభుత్వం తిరస్కరిస్తోందని, ఎందుకంటే అవి బిజెపి ప్రభుత్వ కప్పిపుచ్చుకునే సిగ్గులేని ప్రయత్నాలను బహిర్గతం చేస్తున్నాయని అన్నారు.

దేశంలో ప్రస్తుత నిరుద్యోగరేటు 9.2 శాతానికి చేరిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) నివేదిక పేర్కొంది. మహిళల్లో అత్యధికంగా 18.5 శాతంగా ఉందని అన్నారు. ఐఎల్ఒ నివేదిక ప్రకారం.. దేశంలోని నిరుద్యోగుల్లో 83 శాతం యువత ఉన్నారు. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం.. 2012-2019 మధ్య సుమారు 7 కోట్ల మంది యువత శ్రామిక శక్తిలో చేరారు. కానీ ఉపాధిలో సున్నా వృద్ధి -0.01 మాత్రమేనని ఖర్గే పేర్కొన్నారు.

**నిరుద్యోగ యువత** దేశంలోని 25 ఏళ్లలోపు గ్రాడ్యుయేట్లలో 42.3 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని ఖర్గే 2023 అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ నివేదికను ప్రస్తావించారు. భారతదేశంలో ఏడాదికి 1.2 కోట్ల ఉద్యోగాలు అవసరం. 7 శాతం జిడిపి వృద్ధి కూడా యువతకు తగినంతగా ఉద్యోగాలను సృష్టించదు. మోడీ ప్రభుత్వ హయాంలో సగటున 5.8 శాతం జిడిపి వృద్ధి రేటును మాత్రమే సాధించిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా ప్రైవేట్ సెక్టార్, స్వయం ఉపాధి లేదా అసంఘటిత రంగం ఏదైనా మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉపాధి లేకుండా చేయడమేనని ఖర్గే ఎద్దేవా చేశారు.

# జాతీయ వార్తలు

## పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అరికట్టాలి.. ఫరూక్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ :** భారత్ పొరుగు దేశమైన పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అరికట్టాలని జమ్మూ అండ్ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా కోరారు. మంగళవారం కాశ్మీర్లోని కథువా జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో ఐదుగురు సైనికులు మృతి చెందారు. పలువురు గాయాలపాలయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ అబ్దుల్లా పాకిస్తాన్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఉగ్రవాదం ఎవరికి సహాయం చేయదు. మన పొరుగు దేశం (పాకిస్తాన్) ఉగ్రవాదులను సరిహద్దు దాటి పంపడం ద్వారా మార్పు తీసుకువస్తుందని భావిస్తే అది ఎప్పటికీ జరగదు. ఈరోజు జరిగిన ఉగ్రదాడిలో ఐదురుగు సైనికులు ప్రాణాలర్పించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇలాంటప్పుడు ఇరుదేశాల మధ్య ఉన్న సరిహద్దు సమస్య ఎలా పరిష్కారమవుతుంది? ఈ పోరాటం వల్ల రెండు దేశాలకు వినాశనమే తెస్తుంది. దయచేసి ఈ ఉగ్రవాదాన్ని ఆపండి. ఉగ్రవాదమనేది ప్రపంచంలో ఎక్కడైనా ఖండించబడుతుంది. నేడు ప్రపంచంలో ఏ దేశం కూడా ఉగ్రవాదాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. అందరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. అలాంటిది మీరు (పాకిస్తాన్) ఉగ్రవాదానికి పాల్పడడం ద్వారా ఏమి సాధిస్తున్నారు? ఉగ్రవాదం వల్ల మృతి చెందిన సైనికుల కుటుంబాలు నేడు శోక సంద్రంలో మునిగాయి.' అని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఉగ్రవాదాన్ని అరికట్టడానికి ఇరు దేశాలు చర్చిస్తాయా అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఫరూక్ 'ఉగ్రవాదం ఆగిపోయినప్పుడే చర్చలు జరుగుతాయి. మేము కూడా చర్చలకు సానుకూలంగా ఉన్నాము. ఇరు దేశాల మధ్య కచ్చితంగా చర్చలు జరగాలి. కాకపోతే అంతకంటే ముందు పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి.' అని ఆయన అన్నారు. కాగా, కథువా ఘటనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఖండించారు. 'కథువా జిల్లాలో ఆర్మీ సిబ్బంది కాన్వారుపై జరిపిన దాడి పిరికిపంద చర్య. ఈ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను.' అని ముర్ము సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చేసి పోస్టులో పేర్కొన్నారు

## పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ నాగు

**చండీగఢ్ :** పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ షీల్ నాగు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం ఉదయం పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పంజాబ్ సిఎం భగవంత్ మాన్, హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. జస్టిస్ నాగు గతంలో మధ్యప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. కొద్ది రోజుల క్రితం ఆయన పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. పంజాబ్, హర్యానా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ రవిశంకర్ ఝా పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టు కొలీజియం గతేడాది డిసెంబర్ 27న జస్టిస్ నాగు పేరును సిఫారసు చేసిన సంగతి తెలిసిందే

## సీఎం చంద్రబాబు విశాఖ పర్యటనను విజయవంతం చేయాలి



★హెూంమంత్రి వంగలపూడి అనిత

**అనకాపల్లి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఈ నెల 11వ తేదీన ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముందుగా అనకాపల్లి జిల్లాలోని పోలవరం ఎడమ కాలువ పనులను పరిశీలిస్తారని, అనంతరం భోగాపురం ఎయిర్ పోర్టుకు వెళ్లనున్నట్టు చెప్పారు.

దీనికి సంబంధించి అవసరమైన ఏర్పాట్లను శాఖల వారీగా చేయాలని ఆమె ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి. మురళీకృష్ణ, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్,అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయ భాస్కర్, అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, నర్సీపట్నం ఆర్డీవో జయరాం, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవిందు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, ఇరిగేషన్, రోడ్లు మరియు భవనాలు, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు కాళ్ల కింద పడేసి తొక్కినా.. మీలో అహంకారం తగ్గలేదా ?



★కేటీఆర్ పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫైర్

**నెల్లూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రజలు కాళ్ల కింద పడేసి తొక్కినా.. మీలో అహంకారం తగ్గకపోవడం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందని టీడీపీ మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. కేటీఆర్ ఢిల్లీలో మీడియా చిట్ చాట్ లో మాట్లాడుతూ వైసీపీ ఓటమిపై పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో తండ్రి ఫామ్ హౌస్ కు, కొడుకు కలెక్షన్ హౌస్ కు పరిమితమయ్యారని విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని కాళ్ల కింద పడేసి తొక్కినా, మీ సొంత చెల్లెలు కవిత జైలులో మగ్గుతున్నా మీలో అహంకారం తగ్గకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఆ అహంకారాన్ని ఆత్మవిశ్వాసంగా భావించడంతో మీ కళ్లకున్న పొరలు ఇంకా తొలగనట్టుంది అని, ఆ పొగరుతోనే ఆంధ్రప్రదేశ్ నాశనమైపోవాలని కోరుకున్నారని మండిపడ్డారు. జగన్ లాంటి నియంత చేతిలో ఏపీ మరో ఐదేళ్లు నలిగిపోవాలని ఆశించారని, అందుకే మీకు తెలంగాణ ప్రజలు ముందుగానే గుణపాఠం చెప్పారని అన్నారు.

మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని అక్రమ కేసులో జైలుకు పంపినప్పుడు మీరు వ్యంగ్యంగా పెట్టిన ట్వీటే మీ కొంప ముంచిందని గుర్తుంచుకోవాలని కేటీఆర్ కు సోమిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాగా ఏపీ రాజకీయాలపై కేటీఆర్ మాట్లాడుతూ.. జగన్ ఓడించేందుకు ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ శర్మిలను ప్రతిపక్షాలు పావులుగా వాడుకున్నారని, శర్మిల వల్ల వైసీపీకి కొంత డ్యామేజీ జరిగిందని తెలిపారు. ఐదేళ్లలో ప్రజలకు సంక్షేమం చేసిన ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం తనకు ఆశ్చర్యం కలిగించిందని, కేవలం 11 స్థానాల్లోనే వైసీపీ విజయం సాధించినప్పటికీ.. 40 శాతం ఓటింగ్ పర్సంటేజ్ సాధించడం గొప్ప విషయమన్నారు. నిత్యం ప్రజల్లో తిరిగే వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎన్నికల్లో ఓడిపోడం కూడా తనను షాక్కి గురి చేసిందని అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విడిగా పోటీ చేసి ఉంటే.. ఏపీ ఎన్నికల ఫలితాలు మరోలా ఉండేవని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఓఎస్డీగా వెంకటకృష్ణ



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీగా కె.వెంకటకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కె.వెంకటకృష్ణ ప్రస్తుతం జీఏడీలో అడిషనల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు . గతంలో సీఎస్ జవహర్ రెడ్డి వద్ద ఓఎస్డీగా విధులు నిర్వహించారు.. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో సుధీర్ఘ అనుభవం కలిగిన అధికారిగా వెంకటకృష్ణకు పేరు ఉంది. ఇప్పటికే యువ అధికారి మధుసూదన్‌ను పవన్ కల్యాణ్‌కు ఓఎస్డీగా నియమించారు. కడప జిల్లా ఆర్డీవో పనిచేస్తున్న మధుసూదన్‌ను ఓఎస్డీగా నియమిస్తూ నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు పవన్ కల్యాణ్ ఓఎస్డీగా యువ ఐఏఎస్ కృష్ణ చైతన్యను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా ఓఎస్డీలుగా గ్రూప్ 1 స్థాయి అధికారులు, ఆర్డీవోలను నియమిస్తుంటారు. కానీ తన తీరుతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న యువ ఐఏఎస్ అధికారి కృష్ణ చైతన్యను ఓఎస్డీగా నియమించాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనికి ఏపీ సీఎం చంద్రబాబు కూడా అనుమతించారు. కానీ కృష్ణ చైతన్య ప్రస్తుతం కేరళ రాష్ట్ర కేడర్‌లో పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణ చైతన్యను డిప్యూటేషన్‌పై ఏపీకి పంపించాలని కేరళ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. త్వరలోనే కృష్ణచైతన్య కూడా డిప్యూటేషన్‌పై వచ్చే అవకాశం ఉంది.

# హాస్టల్ లో చదివే ప్రతి విద్యార్థి మన బిడ్డే

★వారిని కంటికి రెప్పలా చూసుకోవాలి
★చంద్రబాబు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అందరం కలిసి పనిచేద్దాం
★బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మన మీద నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో వదులుతున్నారని వారిని తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని బిసి సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత సూచించారు. మంగళవారం వెలగపూడిలోని సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ మరియు సాధికారత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ శాఖ హాస్టల్స్ పై విద్యార్థుల తల్లిదండ్రులు చాలా నమ్మకం పెట్టుకున్నారు. అధికారులు బాగా పని చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ కు బాగా డిమాండ్ పెరిగింది. అయితే కొన్ని చోట్ల హాస్టళ్ల నిర్వహణపై వస్తున్న పిర్యాదులను సరిచేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు.

ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల బారీన పడకుండా రెగ్యూలర్ గా మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంకోసం ట్యూటర్లను నియమించకోవడంతో పాటు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని సూచించారు. హాస్టల్ సంక్షేమ అధికారి కచ్చితంగా హెడ్ క్వార్టర్ లోనే నివాసం ఉంటూ హాస్టల్ ను పర్యవేక్షించాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. జిల్లా డిప్యూటి డైరెక్టర్ ఆకాస్మిక తనఖీలు చేపట్టాలని, ప్రతి నెల తప్పకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా గత ఏడాది డిసెంబర్ నుంచి కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు పెండింగ్ లో ఉన్న విషయం అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రితో మాట్లాడి గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన ప్రతి బిల్లును వీలైనంత త్వరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధికారులు కలెక్టర్లతో సమన్వయంగా ఉంటూ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా హాస్టల్స్ లో సౌకర్యాలను మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు.

సమీక్షసమావేశంలో పాల్గొన్న బిసి వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అనంత్ రామ్, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ కృష్ణమోహన్, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రాజు. 26 జిల్లాల బిసి సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో శ్రావణమాసోత్సవాలు.. ఆ రోజుల్లో స్పర్శ దర్శనాలు బంద్..!



**శ్రీశైలం ( జర్నలిస్ట్ ఫైల్ )** ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 3 వరకు శ్రావణమాసం వేడుకలు జరుగనున్నాయి. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై పరిపాలన భవనంలో ఆలయ ఈవో పెద్ది రాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శ్రావణ సోమవారాలు, పౌర్ణమి, వరలక్ష్మీవ్రతం, శుద్ధ, బహుళ ఏకాదశి రోజులు, శ్రావణ మాసశివరాత్రి, సెలవు రోజుల్లో భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**ఐదురోజులు అలంకార దర్శనాలే..**

శ్రావణమాసంలో ఐదురోజుల పాటు భక్తులకు అలంకార దర్శనాలు కల్పించనున్నట్లు ఈవో తెలిపారు. ఆగస్టు 15 నుంచి 19 వరకు స్పర్శ దర్శనాలను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఏకాదశి, వరలక్ష్మీవ్రతం, శ్రావణ పౌర్ణమి పర్వదినాల్లో ఆలయానికి భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని శని, ఆది, సోమవారాలు, స్వాతంత్ర్య దినోత్సవం, వరలక్ష్మీవ్రతం, శ్రావణ పౌర్ణమి రోజుల్లో గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలు, ఆర్జిత కుంకుమార్చనలు పూర్తిగా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అభిషేకాలను నిలిపివేసే రోజుల్లో రోజుకు నాలుగు విడతల్లో స్వామివారి స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. స్పర్శ దర్శనం టికెట్లు ప్రస్తుతం దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా ఆయా టికెట్లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. మిగతా రోజుల్లో సేవలు యథావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు. భక్తులు ఆర్జిత సేవాటికెట్లను ఆన్‌లైన్ ద్వారానే బుక్ చేసుకోవాలని స్పష్టం చేశారు. ఆలయ ద్వారాలు వేకువ జామున 3గంటలకు తెరిచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతఃకాల పూజలు చేయనున్నట్లు తెలిపారు. 4.30 గంటల నుంచి మహామంగళహారతి నుంచే భక్తులను దర్శనాలకు అనుమతిస్తామన్నారు.

**సామూహిక వరలక్ష్మీవ్రతాలు..**

సాయంత్రం 4 గంటల వరకు సర్వదర్శనం కొనసాగుతుందని.. తిరిగి సాయంత్రం 4గంటల తర్వాత ఆలయ శుద్ధి నిర్వహించి.. మంగళవాయిద్యాలు, ప్రదోషకాల పూజ, సుసాంధ్యం తర్వాత 5.30 గంటల మహామంగళహారతి ప్రారంభమవుతుందని, అప్పటి నుంచి రాత్రి 11గంటల వరకు దర్శనాలు కొనసాగుతాయని వివరించారు. ఆగస్టు 16న 1500 మంది ముత్తయిదువులతో సామూహిక వరలక్ష్మీ వ్రతం జరిపిస్తామన్నారు. అలాగే, నాల్గో శుక్రవారం 500 మంది చెంచు, 1000 మంది ఇతర భక్తులతో వ్రతం చేయించనున్నట్లు తెలిపారు. భక్తులకు ప్రసాదాలతో పాటు చీర, రవికవస్త్రం, గాజులు, పుసుపు కుంకుమలు, కైలాస కంకణాలు, శ్రీశైల ప్రభ మాసపత్రిక అందజేయనున్నట్లు చెప్పారు. వ్రతకర్తలకు స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించడంతో పాటు శేషవస్త్రంగా చీరెను అందజేయనున్నట్లు తెలిపారు. అయితే, చీరె అందించడం తొలిసారని వివరించారు. అలాగే, భక్తుల సౌకర్యార్థం పరోక్ష సేవగా వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకునే అవకాశం దేవస్థానం కల్పిస్తుందన్నారు. లోక కల్యాణార్థం అఖండ చతుస్సప్తహ శివభజనలు జరిపించనున్నట్లు ఈవో పెద్ది రాజు వివరించారు.

## సీబీఐ పేరుతో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యేకు రూ.50 లక్షలు టోకరా



**తిరుపతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే ఎన్.ఆర్. జయదేవనాయుడు రూ.50లక్షలు పోగొట్టుకున్నారు. ఈనెల 5న వాట్సాప్ కాల్ చేసిన కేటుగాళ్లు తాము సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ అధికారులమంటూ బిల్డప్ ఇచ్చారు. మనీ లాండరింగ్ కేసులో మీ పేరు ఉందని, అరెస్ట్ చేసి జైల్లో పెడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. తాము పంపే అకౌంట్ నంబర్లకు నగదు బదిలీ చేయాలంటూ.. సుమారు రూ.50లక్షలు తమ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. మోసపోయామని గ్రహించిన మాజీ ఎమ్మెల్యే పాకాల పోలీసులను ఆశ్రయించారు.

**ఎమ్మెల్యే మోసపోయిందిలా..!**

చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే ఎన్.ఆర్.జయదేవనాయుడుకి జులై 5న ఓ మహిళ వాట్సాప్ కాల్ చేసింది. ఫోన్ చేసిన ఆ మహిళ మీ బ్యాంకు ఖాతా నుంచి కోట్ల రూపాయలు బదిలీ అయినట్లు గుర్తించామని చెప్పారు. నాయక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి బ్యాంకు ఖాతాలు తనిఖీ చేయగా.. మీ పేరు బయటకు వచ్చిందని మాజీ ఎమ్మెల్యేకు మహిళ చెప్పింది. మనీల్యాండరింగ్ కేసులో మిమ్మల్ని అరెస్టు చేస్తామని ఆమె బెదిరింపులకు దిగారు. అనంతరం తన పైఅధికారితో మాట్లాడాలని మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చింది. పైఅధికారినంటూ మాట్లాడిన వ్యక్తి జయదేవ నాయుడుపై బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని జయదేవ నాయుడు చెప్పినా వారు వినలేదు. తాము ఫోన్ చేసిన విషయం ఎవరికీ చెప్పొద్దని, చెప్తే వెంటనే అరెస్టు చేస్తామని హెచ్చరించారు.

ఓ అకౌంట్ నంబర్ పంపిస్తామని దానికి రూ.50లక్షలు బదిలీ చేస్తే తనిఖీ చేసిన అనంతరం తిరిగి పంపిస్తామని ఆ వ్యక్తి జయదేవనాయుడుకు చెప్పారు. దీంతో శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే తన ఆరు ఖాతాల నుంచి ఆర్టీజీఎస్ ద్వారా రూ.50లక్షలు వారు చెప్పిన అకౌంట్‌కు పంపించారు. అనంతరం అమెరికాలో ఉన్న తన కుమారుడికి జరిగిన విషయం చెప్పారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన ఎమ్మెల్యే కుమారుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని చెప్పారు. దీంతో మాజీ ఎమ్మెల్యే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎస్పీ సూచనల మేరకు మాజీ ఎమ్మెల్యే జయదేవనాయుడు.. తిరుపతి జిల్లా పాకాల పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## షర్మిల వల్ల వైసీపీకి డ్యామేజ్ : కేటీఆర్



**పొలిటికల్ డెస్క్ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జగన్ నేతృత్వంలోని వైసీపీ ఘోర ఓటమి పాలైన విషయం తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాల్లో బరిలోకి దిగిన వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితమై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ క్రమంలో వైసీపీ ఓటమిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో కేటీఆర్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ ను ఓడించేందుకు ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలను ప్రతిపక్షాలు పావుగా వాడుకున్నాయని అన్నారు. షర్మిల వల్ల వైసీపీకి కొంత డ్యామేజ్ జరిగిందని.. అంతకుమించి ఆమె చేసిందేమి లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో ప్రజలకు సంక్షేమం చేసిన ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. కేవలం 11 స్థానాల్లోనే వైసీపీ విజయం సాధించినప్పటికీ.. 40 శాతం ఓటింగ్ పర్సంటేజ్ సాధించడం గొప్ప విషయమన్నారు. నిత్యం ప్రజల్లో తిరిగే వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎన్నికల్లో ఓడిపోడం కూడా తనను షాక్కి గురి చేసిందని అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విడిగా పోటీ చేసి ఉంటే.. ఏపీ ఎన్నికల ఫలితాలు మరోలా ఉండేవని కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని కేసీఆర్, కేటీఆర్ పలుమార్లు జోస్యం చెప్పిన విషయం తెలిసిందే. కానీ కేసీఆర్, కేటీఆర్ అంచనాలు తప్పి.. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది.

## దుర్గమ్మ సేవలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి,మంత్రి శ్రీధర్



**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రెండో అతిపెద్ద దేవాలయమైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మ వారిని తెలంగాణ రాష్ట్ర మంత్రులు దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు లు మంగళవారం విచ్చేయగా దేవాదాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్ ఎస్ సత్యనారాయణ ఆలయ కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామారావు లు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లకు కమిషనర్ అమ్మవారి శేష వస్త్రం, చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాలు వైదిక కమిటీ సభ్యుడు శంకర సాండిల్య ఇతర ఆలయ అధికారులు ఉన్నారు.

**తెలుగు ప్రజలందరూ చల్లగా ఉండాలి**

దర్శనానంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ, ఎన్నో ఆశలు ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సమగ్ర అభివృద్ధి చేయడానికి అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్థించనట్లు చెప్పారు. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండే విధంగా అమ్మవారి దీవించాలని కోరానని వెల్లడించారు.. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని కనుకదుర్గ అమ్మవారిని వేడుకున్నానని చెప్పారు.

## వైసీపీ నేతల భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలి



★టీడీపీ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతల భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలని టీడీపీ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. చిత్తూరు నుంచి ఉత్తరాంధ్ర వరకు వైసీపీ నేతలు వేల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో సీఎం నుంచి సీఎస్ వరకు అంతా కుమ్మక్కై భూములు దోచుకున్నారని ధ్వజమెత్తారు. జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి సహా వైసీపీ పెద్దల కనుసన్నల్లో భూకబ్జాలు జరిగాయన్నారు. విశాఖ, ఉత్తరాంధ్రలోనే 40 వేల ఎకరాలకు పైగా వైకాపా వాళ్లు కొల్లగొట్టేశారని చెప్పారు. "అసైన్డ్ భూములపై శాశ్వత హక్కుల పేరుతో పేదల పొలాలు లాక్కున్నారు. శ్వేతపత్రంలో భూదోపిడీ మొత్తం ప్రజల ముందు పెడతాం. భూములు రీ సర్వే, చట్టంలో లొసుగులతో ఎన్ని భూములు కొట్టేశారో తేలాలి. బినామీలను అడ్డం పెట్టుకుని విలువైన ప్రభుత్వ, ప్రైవేటు భూములు కాజేశారు. సొంత కంపెనీలకు సీఎంగా జగన్ అడ్డదారుల్లో వేల ఎకరాలు కట్టబెట్టారు. జగనన్న కాలనీల పేరిట పేదల ఇళ్ల స్థలాల పథకంలోనూ భారీగా దోచుకున్నారు. వైకాపా భూ అక్రమాలపై కఠిన చర్యలతో పాటు ఆస్తులు మొత్తం రికవరీ చేయాలి" అని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# జీజీహెచ్ మాతా శిశు కేంద్రానికి రోటరి క్లబ్ కోటి రూపాయల విరాళం



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న మాత శిశు సంరక్షణ కేంద్రం అభివృద్ధి కోసం కోటి రూపాయల విరాళాన్ని రోటరీ క్లబ్ అఫ్ గుంటూరు ప్రకటించడం అభినందనీయమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి శాసనసభ్యులు నసీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం ఆసుపత్రి లోని పాత ఓపి వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష రూపాయల విలువగల సిమెంట్ బల్లలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం అనేక సందర్భాల్లో వివిధ పరికరాలను అందచేశారని ఆయన గుర్తు చేశారు. ఈ ఆసుపత్రి పై నమ్మకం తో రోగులు, వారి సహాయకులు వస్తున్నారని వారికి అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అయన తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ మూడు వేల నుంచి నాలుగు వేల మంది వస్తున్నారని గుర్తు చేశారు. రోగుల కోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నామని అయన అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సేవా సంస్థ ముందుకు వచ్చి సిమెంట్ బల్లలను అందించడం అభినందనీయమని అయన కొనియాడారు. డయారియా కేసుల విషయంలో ఆనాడు నసీర్ అహ్మద్ ఎంతో చొరవ తీసుకోవడం వల్ల రోగులను ప్రాణాలను కాపాడలిగామని ఆయన గుర్తు చేసారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అధ్యక్ష, కార్యదర్సులు గాలి సుబ్బారావు, పివి సత్యనారాయణ, చదలవాడ రఘు, ఎల్ చంద్రశేఖరన్, కె వీ భాస్కర రావు, జగదీశ్, టిడిపి కార్పొరేటర్ పోతురాజు సమత,ఎం శ్రీనివాస రావు, బ్రహ్మం, సంతోష్ పాల్గొన్నారు.

**ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో...**

ఏపీ ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో 25 వేల రూపాయల విలువ గల 60 కుర్చీలను ఆసుపత్రి కి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దాతలు విరాళం గా ఇచ్చే వస్తువులను సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఆసుపత్రి లో సమస్యలను తెలుసుకుని తమ వంతుగా వివిధ రూపాల్లో దానం చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు. సమాజం కోసం దానం చేస్తే ఎంతో సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు.

మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె రజని మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం గతంలో ఏదో ఒక సందర్భం లో వివిధ వైద్య పరికరాలు, వస్తువులను అందచేశామన్నారు.

ఈ కార్యక్రమం లో ఫొరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ ఎం సుబ్బారావు, మహిళా విభాగం కె శైలజ రాణి, ఎం రాధ, పోలిశెట్టి యామిని, చక్కా శాంతి, శ్రీ కన్యాకాపరమేశ్వరి దేవస్థానం కమిటీ చైర్మన్ ఎన్ సురేష్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ఫైల్
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా..
సంప్రదించండి - 7661805968
అతితక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరుమార్పు, లీగల్ ప్రకటనలకు...
సంప్రదించండి - 7416812467

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467